ఆకాశవాణి, హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 25.06.2025 సమయం: 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. ఈరోజు సంవిధాన్ హత్యా దివస్ ను పాటించారు. అత్యవసర పరిస్థితిలో సహితం ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసాన్ని చెక్కుచెదరకుండా ప్రదర్శించారని ప్రధానమంత్రి నరేంద్రమోది అన్నారు.
2. తెలంగాణాలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న పలు భూసమస్యలను పరిష్కరించడంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు.
3. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.
4. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో సహా నలుగురు సభ్యులు ఆక్సియం-4 మిషన్ అమెరికాలోని ఫ్లోరిడాలో కెనడి అంతరిక్ష పరిశోధనా కేంద్రం నుంచి ఈరోజు బయల్దేరి వెళ్లింది.

DIWAS

ఈరోజు సంవిధాన్ హత్యా దివస్ ను పాటించారు. 1975 జూన్ 25న మన దేశంలో అత్యవసర పరిస్థితిని విధించి, రాజ్యాంగాన్ని అణగదొక్కిన సందర్భంగా ఈ దినాన్ని పాటించారు. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ప్రాణ త్యాగం చేసిన వారికి, బాధితులకు నివాళులర్పించారు. జయప్రకాశ్ నారాయణ్, మురార్జీ దేశాయ్, అటల్ బిహార్ వాజ్ పాయ్, ఎల్.కె.అద్వాని వంటి దిగ్గజ నేతలను మీసా చట్టం కింద జైల్లో పెట్టారు. ఈ చట్టాన్ని విస్తృతంగా ఉపయోగించి, 35 వేల మందిని నిర్బంధించి, ఎటువంటి విచారణ లేకుండా జైల్లో పెట్టారని షా కమిషన్ పేర్కొంది. 2 లక్షల 20 వేల మందిని భారత జైళ్లల్లో బంధించి వుంచారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోది ఆకాశవాణి మన్ కీ బాత్ కార్యక్రమంలో తన ఆలోచనలను పంచుకుంటూ... అటువంటి పరిస్థితులలో కూడా ప్రజలు ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసాన్ని ప్రదర్శించారని అన్నారు.

(BYTE PM)

21 నెలలు సాగిన ఎమెర్జెన్సీలో ప్రాథమిక హక్కులను కాలరాచారు. మీడియాకు నిర్బంధం విధించారు.

NSD

BANDI SANJAY

మన దేశంలో అత్యవసర పరిస్థితి కాలం భారత ప్రజాస్వామ్య చరిత్రలో అత్యంత చీకటి అధ్యాయమని కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పౌరుల గొంతు నొక్కారని, పౌర హక్కులు నశించాయని, ప్రతిపక్ష నేతలను జైల్లో పెట్టారని బండి సంజయ్ విమర్శించారు.

PN

ఉత్తమ కుమార్:

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చట్టపరంగా అడ్డుకుంటామని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణా రైతులు ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా చూడడమే తమ ముందున్న కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టును నిర్మిస్తే తెలంగాణా ప్రాంత ప్రయోజనాలుకు వాటిల్లే నష్టం పై బలమైన వాదనలు వినిపించి ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలువరిస్తామన్నారు. ఈ రోజు ఎర్రమంజిల్ కాలనీ లోని నీటిపారుదల శాఖా కేంద్ర కార్యాలయంలో నీటిపారుదల శాఖా ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.

PN

CPSU LANDS

తెలంగాణాలో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్ లో వున్న భూ సమస్యల పరిష్కారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ఈరోజు ఆయన కేంద్ర నూతన, పునరుత్పత్తి శాఖ సహాయమంత్రి పద్మ యశో నాయక్ ను, అనంతరం కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కలుసుకున్నారు. 1960లో అప్పటి అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్, దాని చుట్టుపక్కల కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు సబ్సిడీ ధరలతో భూ కేటాయింపులు చేసిందని శ్రీధర్ బాబు వివరించారు. అయితే ఈ సంస్థల్లో చాలావరకు మూసివేయబడటం కాని, ఉత్పత్తి ఆపివేయడం కాని జరిగిందని తెలిపారు. ఈ సమస్య పట్ల ప్రత్యేక దృష్టి సారించి, ఈ భూములను ప్రజా ప్రయోజనాలు, పరిశ్రమల కొరకు సమర్ధవంతంగా ఉపయోగించుకోవడానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని ఆయన కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

PN

HC

మూడు నెలల్లోగా గ్రామ పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో జరుగుతున్న జాప్యంపై దాఖలైన ఆరు పిటీషన్లపై న్యాయమూర్తి టి.మాధవిలత తీర్పు వెలువరిస్తూ... ఈ ఎన్నికలు సకాలంలో నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

PN

COTTAGE

అత్యధిక ఉపాధి, ఆదాయాన్ని కల్పించే కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం చురుగ్గా ప్రోత్సహిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ వద్ద బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వెనుకబడిన వర్గాల హస్తకళ, కుల వృత్తుల ఉత్పత్తుల విక్రయం, ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ... హస్త కళాకారులు, చేతి వృత్తుల వారి సాంప్రదాయ ఉత్పత్తులు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కాగా, ఈ ఎగ్జిబిషన్ ఈ రోజు నుంచి 29వ తేదీ వరకు వుంటుంది.

MSL

KHAMMAM

అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. ఈ రోజు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి మంత్రి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

పిటిసి ఖమ్మం

ROAD VICTIMS

జాతీయ రహదారులపై ప్రయాణించే వారు ప్రమాదానికి గురైతే తక్షణ వైద్య సహాయం అందేందుకు నగదు రహిత రోడ్డు ప్రమాద బాధిత వైద్య సహాయ పథకాన్ని ప్రారంభించినందుకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ - కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఈరోజు ఒక సన్నద్ధత సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రోడ్డు భద్రత, అత్యవసర ఆరోగ్య రక్షణ విషయంలో ఈ పథకం ఒక కీలక ముందడుగని చెప్పారు. ఈ సమావేశంలో రవాణా, ఆరోగ్య, పోలీస్, బీమాతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. కాగా, ప్రమాదం జరిగిన మొదటి వారంలో ప్రతి బాధితునికి లక్షన్నర రూపాయల నగదు రహిత వైద్య చికిత్సను ఈ పథకం కింద అందిస్తారు. ప్రమాదం జరిగిన 24 గంటల్లో వైద్యం అందిస్తారు. ఆయుష్మాన్ భారత్, పిఎమ్ జెఏపై పథకం కింద నమోదైన ఆసుపత్రుల్లో ఈ వైద్య సేవలు అందుతాయని ఒక అధికార ప్రకటనలో తెలియజేశారు.

PN

BONALU

గోల్కొండ కోటలో శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో రేపు ప్రారంభం కానున్న నెలనాళ్ల బోనాల వేడుకలకు చరిత్రాత్మక గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఈ సందర్భంగా దాదాపు 300 మంది లంగర్ హౌస్, ఆ చుట్టుపక్కల మహిళలు ఈరోజు మెట్ల పూజలు నిర్వహించారు. కాగా, మెట్ల పూజలో పాల్గొన్న మహిళలను గుడి యాజమాన్యం సత్కరించిందని దేవాలయ కార్య నిర్వహణాధికారి సిహెచ్ వసంత చెప్పారు.

పిఎన్

మంచిర్యాల

మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయనీ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈ నియోజకవర్గంలో మంత్రి వివేక్ విస్తృతంగా పర్యటించారు. చెన్నూర్ మున్సిపాలిటీలో సుమారు 34 లక్షల రూపాయల నిధులతో చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించారు, అనంతరం భీమారంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 66 లక్షల రూపాయల నిధులతో అదనపు డార్మెటరీ గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. చెన్నూరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతామన్నారు.

(సౌండ్ బైట్)

పిటిసి మంచిర్యాల

AXIOM-4

భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో కూడిన నలుగురు వ్యోమగాముల బృందం ఈ మధ్యాహ్నం 12 గంటల 1 నిమిషానికి ఫ్లోరిడాలోని నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఫాల్కన్-9 రాకెట్ ద్వారా రోదసి యాత్రకు బయల్దేరి వెళ్లింది. ఈ అంతరిక్ష బృందానికి అమెరికా కమాండర్ పెగ్గీ వైట్ సన్ నాయకత్వం వహిస్తున్నారు. హంగేరి వ్యోమగామి టైబర్ కపు, పోలాండ్ వ్యోమగామి స్లావోజ్ వుజ్ నాన్ స్కీ వున్నారు. రోదసి నుంచి శుభాంశు శుక్లా ఒక సందేశం పంపిస్తూ... తాను చెప్పలేనంత ఆనందంతో రోదసి యాత్ర సాగిస్తున్నానని అన్నారు. 41 ఏళ్ల తరువాత మన దేశం అంతరిక్ష యాత్ర కొనసాగిస్తోందని క్షణానికి 7.5 కిలోమీటర్ల వేగంతో భూప్రదక్షణ సాగుతోందని చెప్పారు.

(BYTE GROUP CAPTAIN SHUKLA)

కాగా, మన దేశం నుంచి 1984లో తొలిసారిగా అంతరిక్ష యాత్ర జరిపిన వింగ్ కమాండర్ రాఖేష్ శర్మ తరువాత, ఇప్పుడు శుభాంశు శుక్లా రెండవ వ్యోమగామి అయ్యారు.

NSD

పీఎంజుగా పథకం

ఆసిఫాబాద్ జిల్లాలోని గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం జుగా పథకాన్ని తీసుకువచ్చిందని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి రమాదేవి తెలిపారు. తిర్యాని మండలం పంగిడిమాదారలో గిరిజనులతో నిర్వహించిన సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...

(సౌండ్ బైట్)

పిటిసి అసిఫాబాద్

**ROAD VICTIMS:**State Transport Minister Ponnam Prabhakar expressed gratitude to Union Minister Nitin Gadkari for launching the "Cashless Treatment Scheme for Road Accident Victims, 2025", a major initiative aimed at saving lives by providing immediate medical care to accident victims without upfront costs. Speaking at a preparatory review meeting with officials from various departments, including Transport, Police, Health and Insurance at Secretariat today, the Minister said the scheme is a critical step in road safety and emergency healthcare. The scheme offers cashless medical treatment up to 1.5 lakh rupees per victim within first week of an accident. Treatment must be initiated within 24 hours of accident and services will be provided through empanelled hospitals under Ayushman Bharat PM-JAY and other designated facilities, an official statement said. PN 12

**CPSU LANDS:**State IT Minister Duddilla Sridhar Babu urged Central government to intervene in resolving long-pending land issues related to Central Public Sector Undertakings (CPSUs) in Telangana. Sridhar Babu today met with Union Minister of State for New and Renewable Energy Padma Yesso Naik and later Union Heavy Industries Minister Kumaraswamy in New Delhi. During the meeting, Minister Sridhar Babu explained that in the 1960s, the erstwhile Andhra Pradesh government had allotted vast tracts of land around Hyderabad and other parts of the State to various CPSUs at subsidised rates. However, many of these undertakings have either shut down operations or ceased production over time. Minister Sridhar Babu appealed to Union Ministers to give special attention to the issue and formulate clear guidelines to ensure that these lands are used effectively for public and industrial purposes. Union Minister Kumaraswamy

responded positively to the request and assured that a meeting would be convened soon to address the concerns raised by State government, an official statement said.PN14

**WEATHER:** Heavy rain is likely to occur at isolated places in Komaram Bheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, and Bhadradri Kothagudem districts of Telangana during the next 24 hours. The Meteorological Centre said today in its weather report that thunderstorms accompanied by lightning are likely to occur at isolated places in all districts of State during the next five days. The southwest monsoon has been active over Telangana. Heavy rainfall occurred at isolated places in Kumaram Bheem and Mulugu districts during the last 24 hours.PN 8

**COTTAGE:** Deputy Chief Minister Bhatti Vikramarka Mallu said Telangana government will actively promote cottage industries, which can generate large-scale employment and income. Speaking to media today after inaugurating stalls set up for the exhibition and sale of BC artisans' handmade products under the aegis of the BC Welfare Department at Tank Bund in Hyderabad, he emphasised that the goods produced by artisans and traditional craftsmen serve great utility to society. The exhibition will continue from the 25th to the 29th of this month, featuring products not only from Hyderabad but also from other districts related to various cottage industries. MSL9

**DIWAS:** Samvidhaan Hatya Diwas is being observed today. It serves as a reminder of what happened when the Constitution of India was trampled over on 25th June 1975. It is also a day to pay homage to each and every person who suffered due to excesses of Emergency. Opposition leaders, including Jayaprakash Narayan, Morarji Desai, Atal Bihari Vajpayee, L.K. Advani, and others arrested under the Maintenance of Internal Security Act (MISA) during emergency. As per the Shah Commission report, the Act was used extensively, and nearly 35 thousand people were detained under preventive detention without trial. Indian jails housed over two lakh 20 thousand prisoners against a capacity of one lakh 83 thousand. Sharing his thoughts in the Mann Ki Baat programme of Akashvani, Prime Minister Narendra Modi had said that people's faith in democracy remained intact despite facing atrocities during the emergency**.(BYTE PM )**During the emergency, which lasted for around 21 months, Fundamental rights were suspended, preventive detentions increased, and restrictions were placed on media. Samvidhaan Hatya Diwas intends to honor the spirit of millions who struggled to revive democracy despite facing inexplicable persecution at hands of an oppressive government.On the occasion of Samvidhan Hatya Diwas today. NSD 18